సూర్య 18వ వసంతంలోకి
www.suryaa.com
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
మంగళవారం 01, ఏప్రిల్ 2025 పేజీలు - 8

# ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు

**- ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**



భువనగిరి, మేజర్ న్యూస్ : రంజాన్ సందర్భంగా భువనగిరి పట్టణంలో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.

# నల్గొండ జిల్లా మతసామరస్యానికి పెట్టింది పేరు

**రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

**నల్గొండ జిల్లా బ్యూరో**

రంజాన్ పండుగ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి సోమవారం నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని మునుగోడు రోడ్డులో ఉన్న ఈద్గాలో పవిత్ర రంజాన్ సందర్భంగా ప్రార్థనలు జరిపిన ముస్లింలతో కిలిసిన అనంతరం జిల్లాలోని ముస్లిం ప్రజలందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వతంత్ర పోరాటంలో ముస్లింల పాత్ర మరువలేనిదని అన్నారు.దేశాభివృద్ధికి ఎంతోమంది ముస్లింలు కృషి చేశారని, అందులో అబ్దుల్ కలాం రాష్ట్రపతిగా, సైంటిస్ట్‌గా చేసిన సేవలు మరువలేనివని అన్నారు. నల్గొండ జిల్లా మతసామరస్యానికి పేరని, హిందూ ముస్లింలు అందరూ కలిసి నల్గొండ పట్టణాన్ని అభివృద్ధి చేసుకొనేందుకు సహకరించాలని పిలుపునిచ్చారు. నల్గొండలో శాంతిభద్రతలు బాగుండాలని, హిందూ, ముస్లింలు అందరూ కలిసిమెలిసి ఉండాలని అన్నారు. నల్గొండ పట్టణంలోని దర్గాలు ఈద్గాల అభివృద్ధికి తాను గత 25 సంవత్సరాల నుండి కృషి చేస్తున్నానని తెలిపారు. ఇక్కడి ఈద్గా తెలంగాణలోనే అతిపెద్ద ఈద్గా అన్నారు. ఇటీవల నల్గొండలో నిర్వహించిన ఇస్తేమాలో సుమారు 40, 50 వేల మంది పాల్గొన్నా ఎలాంటి సమస్య లేకుండా తాగునీరు, అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామన్నారు. ముఖ్యంగా లతీఫ్ సాబ్ దర్గాకు ప్రతి సంవత్సరం నిర్వహించే ఉర్సు, ఇతర ఉత్సవాల సందర్భంగా లక్షల మంది వస్తారని, పెద్దవారు, ముసలివారు గుట్ట ఎక్కలేరని, దీన్ని దృష్టిలో ఉంచుకొని లతీఫ్ సాబ్ దర్గాకు 100 కోట్ల రూపాయలతో ఘాట్ రోడ్ నిర్మిస్తున్నామని, టెండర్లు పూర్తయ్యాయని, త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. లతీఫ్ షాప్ గుట్ట నుండి బ్రహ్మంగారి గుట్ట వరకు రోప్ వే నిర్మిస్తున్నామని, బ్రహ్మంగారి గుట్టకు కూడా వేరే ఘాట్ రోడ్ వేయిస్తున్నామని, 500 కోట్లతో కొత్త బైపాస్ రోడ్ టెండర్లు వేయడం జరిగిందని, వారం రోజుల్లో పనులు మొదలవుతున్నాయన్నారు. నల్గొండలో ముస్లింల సంక్షేమం, అభివృద్ధిలో భాగంగా మహాత్మా గాంధీ యూనివర్సిటీ, మెడికల్ కళాశాల, కలెక్టరేట్ తదితర ప్రభుత్వ సంస్థలలో ఔట్సోర్సింగ్, కాంటాక్ట్ పద్ధతిపై అర్హులైన ముస్లిం అభ్యర్థులను నింపేందుకు 10 శాతం రిజర్వేషన్ కల్పించేలా జిల్లా కలెక్టర్ కు ఇదివరకే ఆదేశించడం జరిగిందని ఆయన వెల్లడించారు. దీంతోపాటు పేద ముస్లింలకు ఇండ్లు కట్టించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, నల్గొండ పట్టణం సమీపంలో పేదవారికి ఇండ్ల నిర్మాణానికి భూమిని గుర్తించడం జరిగిందని, ప్లాట్లు లేని వారికి ప్లాట్లు ఇచ్చి ఐదు లక్షల రూపాయలతో ఇల్లు కట్టిస్తామని, ప్లాట్లు ఉంటే నేరుగా ఇల్లు కట్టించడం జరుగుతుందని ఆయన చెప్పారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ మాట్లాడుతూ జిల్లాలో హిందూ, ముస్లింలందరూ సోదర భావంతో ఉండాలని కోరుతూ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. అదనపు కలెక్టర్ జే.శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బ గాని రమేష్ తదితరులు ఉన్నారు.





# రాజీవ్ యువ వికాస దరఖాస్తులు ఏప్రిల్ 14 వరకు పొడిగింపు

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**





**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో**

జిల్లాలోని నిరుద్యోగ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఓబీసీ, ఈబీసీ, యువత రాజీవ్ యువ వికాస్ పథకానికి మండల ప్రజా పాలన సేవా కేంద్రాలు, మున్సిపల్ ప్రజా పాలన సేవా కేంద్రాలలో మాన్యువల్‌గా దరఖాస్తు చేసుకునేందుకు ఏప్రిల్ 14 వరకు రాష్ట్ర ప్రభుత్వం పొడిగించిందనిజిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. సోమవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ.శాంతి కుమారీలు రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులతో రాజీవ్ యువ వికాసం పై వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. రాజీవ్ యువ వికాసం అమలలో భాగంగా నల్గొండ జిల్లాలో దరఖాస్తుల పరిస్థితిని జిల్లా కలెక్టర్ ఉప ముఖ్యమంత్రికి వివరిస్తూ రాజీవ్ యువ వికాసం కింద ఇప్పటి వరకు 22,356 దరఖాస్తులను ఆన్‌లైన్ ద్వారా స్వీకరించడం జరిగిందని తెలిపారు. నల్గొండ, మిర్యాలగూడల నుండి ఎక్కువగా దరఖాస్తులు వచ్చాయని, జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేకించి రాజీవ్ యువ వికాస పథకానికి సంబంధించి ప్రజాపాలన సేవా కేంద్రాన్ని ఏర్పాటు చేశామని చెప్పారు. మాన్యువల్ దరఖాస్తులను స్వీకరించేందుకుగాను, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అన్ని మండల ప్రజా పాలన సేవా కేంద్రాలు, మున్సిపల్ కమిషనర్ కార్యాలయాలలోని ప్రజా పాలన సేవా కేంద్రాలలో ఖాళీ దరఖాస్తు ఫారాలను ఏర్పాటు చేస్తామని చెప్పారు. అదేవిధంగా ఇప్పటివరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న అన్ని దరఖాస్తుల ప్రింట్ కాపీలు తీసి సిద్ధంగా ఉంచుతామని తెలిపారు. రాజీవ్ యువవికాసం కింద స్వయం ఉపాధి పొందేందుకు ఏప్రిల్ 14 లోగా దరఖాస్తు చేసుకునే విధంగా అన్ని గ్రామాలు, మండల, మున్సిపల్ కేంద్రాలలో విస్తృత ప్రచారం కల్పిస్తామని, అలాగే టామ్ టామ్ చేయిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. రాజీవ్ యువ వికాసం కింద జిల్లాలోని యువత స్వయం ఉపాధి పొందేందుకు ఏప్రిల్ 14 లోగా మండల, మున్సిపల్ ప్రజాపాలన సేవా కేంద్రాలలో మాన్యువల్ గా దరఖాస్తు చేసుకోవాలని జిల్లాలోని నిరుద్యోగ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఓబిసి, ఈబిసి యువతను కలెక్టర్ కోరారు. రాజీవ్ యువ వికాసానికి సంబంధించి సందేహాల నివృత్తికి గాను జిల్లా కలెక్టర్ కార్యాలయంలో

మిగతా 2లో

# కన్నుల పండుగగా జరిగిన శ్రీ స్వర్ణగిరీశుడి కళ్యాణ మహోత్సవం

భువనగిరి, మేజర్‌న్యూస్ : అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతఃకాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది. సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు, ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించడం జరిగింది. 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు. ఉదయం 7 గంటలకు అనంతనామధేయుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి సహస్ర నామార్చన సేవను నిర్వహించారు. స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో లోక కళ్యాణం కొరకు సుదర్శన నరసింహ హవనం నిర్వహించారు. ఉదయం 10:30లకు విశ్వేశ్వరుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి, సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు శ్రీ స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించి ఆనంద పరవశులైనారు. ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా ఈరోజు సుమారు 3500 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30కు ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణ లతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామి వారికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహిం చారు. తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారిని అర్చించి మహా మంగళహారతులు సమర్పించారు. భక్తులు నయన మనోహరంగా శ్రీవారిని దర్శించి ఆనంద పరవశులైనారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు.



సూర్య



# బీసీ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టి తక్షణమే ఆమోదించాలి

## - బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి అనగంటి కృష్ణ

## - ఢిల్లీకి బయలుదేరిన బీసీ సంఘం నాయకులు



మునుగోడు, మేజర్‌న్యూస్ : బీసీ బిల్లును కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ లో ప్రవేశ పెట్టి తక్షణమే ఆమోదించాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి అనగంటి కృష్ణ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏప్రిల్ 2 న జంతర్ మంతర్ వద్ద బీసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించే ధర్నాకు బీసీ సంఘం నాయకులతో కలిసి సోమవారం ఢిల్లీకి బయలుదేరినారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42% రిజర్వేషన్లు కల్పిస్తూ శాసనసభలో చేసిన చట్టాన్ని పార్లమెంటులో ఆమోదించాలన్నారు.కేంద్రం ప్రభుత్వం అమ్మ అన్నం పెట్టదు ఆడుకోనివ్వదు అన్న చందంగా కేంద్ర ప్రభుత్వం తీరు ఉందన్నారు. ఢిల్లీకి బయలుదేరిన వారిలో బీసీ సంక్షేమ సంఘం మునుగోడు నియోజకవర్గ సోషల్ కన్వీనర్ సురిగి నరసింహ గౌడ్, చెరుకుపల్లి వెంకటయ్య, భాసరాజు యాదగిరి, గోసుకొండ శంకర్, చెరుకు సైదులు, మాధగోని మల్లయ్య,చెరుకు శంకర్, గోసు కొండ మల్లేష్, బత్తుల నాగరాజు, నాతి రాము, మల్లికార్జున్, చికిలమెట్ల నరసింహ, గోస్కొండ కృష్ణయ్య, నాగరాజు, సైదులు, లింగస్వామి వెళ్ళారు.

# రాజీవ్ యువ వికాస దరఖాస్తులు ఏప్రిల్ 14 వరకు పొడిగింపు

(మొదటిపేజీ తరువాయి)

టోల్ ఫ్రీ నంబర్ 18004251442 ను ఏర్పాటు చేయడం జరిగిందని ఈ నెంబర్ కు ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవచ్చని ఆమె పేర్కొన్నారు. ఈ పథకం అమలుకు నల్గొండ జిల్లాలో ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ను నోడల్ అధికారిగా నియమించినట్లు తెలిపారు. అంతకుముందు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి రాజీవ్ యువ వికాస పథకంపై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సుమారు 10 వేల కోట్ల రూపాయలను ఖర్చు చేసి నిరుద్యోగ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఓబీసీ, ఈబీసీ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు ప్రతిష్టాత్మకంగా రాజీవ్ యువ వికాస్ పథకాన్ని అమలు చేయనున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్లు ఈ పథకంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి అమలు చేయాలని, క్షేత్ర స్థాయి వరకు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని, మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించి పథకం విధి విధానాలను స్పష్టంగా తెలియజేయాలని చెప్పారు. అలాగే జిల్లా మంత్రులు ,శాసనసభ్యులతో రాజీవ్ యువ వికాస పథకానికి సంబంధించి ఎప్పటికప్పుడు ప్రజలకు తెలిసే విధంగా విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. యువత వారి కాళ్లపై వారు నిలబడి స్వయం ఉపాధి పొందేందుకు ఇది చక్కటి అవకాశం అని, అందువల్ల ఈ పథకంలో పని చేసే ప్రతి ఒక్కరు మనసుపెట్టి పనిచేయాలని, రాజీవ్ యువ వికాసం పథకం కింద దరఖాస్తు చేసుకునే తేదీని పొడిగించాలని క్షేత్రస్థాయి నుంచి వచ్చిన అభ్యర్థనలను దృష్టిలో ఉంచుకొని ఏప్రిల్ 14 వరకు దరఖాస్తు చేసుకునే తేదీని పొడగిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ పథకం కింద అర్హత పొందిన లబ్ధిదారులకు జూన్ 2న సాంక్షన్ ఉత్తర్వులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అనంతరం దశలవారీగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఓబిసి, ఈ బీసీ యువతకు స్వయం ఉపాధి పథకాలను అమలు చేస్తున్నప్పటికీ అవి సరైన విధంగా అమలు కావటం లేదని, అందుకే రాజీవ్ యువ వికాస పథకాన్ని అమలు చేసేందుకు నిర్ణయించడం జరిగిందని, రాజీవ్ యువ వికాస పథకంలో నాణ్యతను ఏ విధంగా పెంపొందింప చేయాలో జిల్లా కలెక్టర్లు ఆలోచించాలని, ఈ పథకం కింద ఏర్పాటు చేసిన యూనిట్లు శాశ్వతంగా ఉపాధి పొందేలా ఉండాలని, ప్రతి జిల్లాలో ఈ పథకాన్ని ప్రత్యేకంగా ప్రత్యేకంగా పర్యవేక్షించేందుకు అధికారిని నియమించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ.శాంతి కుమారి, స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, ప్రిన్సిపల్ సెక్రటరీలు, సందీప్ కుమార్ సుల్తానియా, శ్రీధర్, తదితరులు సూచనలు, సలహాలు చేశారు. అదనపు కలెక్టర్ జే.శ్రీనివాస్, జెడ్పి సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, డిఆర్‌డిఓ శేఖర్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ పీడి రాజ్ కుమార్, జిల్లా సంక్షేమ అధికారిని కృష్ణవేణి, ఇతర అధికారులు, తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు.

## మృతురాలి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం చేసి

# మానవత్వం చాటుకున్న గోలి లింగస్వామి



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని ఇప్పర్తి గ్రామానికి చెందిన ఆవుల రాములు భార్య ఆవుల సుగుణమ్మ సోమవారం మరణించారు. విషయం తెలుసుకున్న ప్రముఖ వ్యాపారవేత్త, బిజెపి నాయకులు గోలి లింగస్వామి అవుల సుగుణమ్మ పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం తన ప్రగాఢ సానుభూతినీ తెలిపి ఖర్చులకు రూ.10,000/- రూపాయలను కుటుంబ సభ్యులకు అందజేసి మానవత్వం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పులకురం సైదులు, మాజీ ఉపసర్పంచ్ అనిమల్ల నాగరాజు, ఆడెపు రవి, బాతరాజు గోవిందు, ఆవుల శ్రీనివాస్, ఆడేపు నాగరాజు, జుట్టు అనీలు, జుట్టు వెంకటయ్య, నక్కల నరేష్, అంతటి యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌కు గురైన కృష్ణారెడ్డిని పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు



నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామానికి చెందిన కొనతం కృష్ణారెడ్డి విద్యుత్ షాక్‌కు గురి కావడంతో సోమవారం చిల్పకుంట్ల బిఆర్ఎస్ పార్టీ నాయకులు మండల కేంద్రంలోని హాస్పటల్‌లో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించారు. అనంతరం మాట్లాడుతూ ఎండిపోతున్న పొలాలను కాపాడుకోవడానికి రైతులు రాత్రి పగలు కష్టపడుతూ పొలాల వద్దనే ఉంటున్నారని లో ఓల్టేజ్ సమస్యల వల్ల ట్రాన్స్ఫారం ఫీజు మార్చే ప్రయత్నంలో కృష్ణారెడ్డి విద్యుత్ షాక్కు గురైనట్లు వారు తెలిపారు. ఎస్సారెస్పీ కాలువల ద్వారా నీటిని విడుదల చేసి ఈ ప్రాంత రైతులను కాపాడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు బిక్కి బుచ్చయ్య గౌడ్,బాణాల సత్యనారాయణ రెడ్డి, బత్తుల విద్యాసాగర్, బత్తుల విజయ్, పులుసు లింగమల్లయ్య, తొట్ల శ్రీను, వెంకట గాంధీ, గురువయ్య తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాల సంత వేలం పాట ప్రకటన

నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని మిర్యాల గ్రామపంచాయతీ సంత వేలంపాట 2025 - 2026 సం..కు గాను ఈనెల 3వ తేదీన వేలంపాట నిర్వహించినట్లు మండల అభివృద్ధి అధికారి,మిర్యాల గ్రామ ప్రత్యేక అధికారి సునీత, పంచాయితీ కార్యదర్శి అనిల్ లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.మిర్యాల గ్రామానికి చెందిన వారు వేలము పాటలో పాల్గొనదడిచినవారు గ్రామపంచాయతీకి ఎలాంటి బాకీ ఉండరాదని, ఇతర గ్రామస్తులు కూడా వేలంపాటలో పాల్గొనదలచినట్లయితే వారు కూడా వారి గ్రామాలలోని గ్రామపంచాయతీకి ఎలాంటి బాకీ ఉండకూడదని తెలిపారు. వేలంపాటలో పాల్గొనదలచిన వారు తహసిల్దారుచే ధ్రువీకరించబడిన 5 లక్షల రూపాయల విలువగల సాల్వెన్సీ సర్టిఫికెట్ ఒరిజినల్ కలిగి ఉండవలెనని పేర్కొన్నారు.03-04-2025. ఉదయం 10 గంటల నుండి 11 గంటల వరకు డిపాజిట్లు స్వీకరించబడునని,పశువులు, జీవాలు, సంతకు ఒకే వేలంపాట కలదని, దీనికిగాను 2 లక్షల రూపాయలు డిపాజిట్ చేయవలెనని,డిపాజిట్ దారులు మాత్రమే వేలంపాటకి అనుమతించబడతారని ఇతరులకు ప్రవేశం లేదని అన్నారు.పశువుల సంత వేలంపాట మొత్తము వేలం కౌలు కాలపరిమితి 01-04-2025 నుండి31-03-2026 వరకు ప్రతి ఆదివారం రోజున కౌలు వేలం పాట దారులకు వర్తించునని తెలిపారు.వేలం పాట పాడదలచిన వారు సరైన ధ్రువపత్రాలను కలిగి ఉండి,సరైన నిర్ణీత సమయంలో 2 లక్షల రూపాయలు డిపాజిట్ చేసి వేలంపాటలో పాల్గొనాలని తెలిపారు.

# హర్జ విగ్రహ ఆవిష్కరణకు పాల్గొన్న ఎమ్మెల్సీ





హలియా, మేజర్‌న్యూస్ : అనుముల మండలం, వీర్లగడ్డ తండ గ్రామ పెద్దమనిషి అంగోతూ హర్జ ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో భాగంగా వారి కుమారుల ఆహ్వానం మేరకు విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న.ఉమ్మడి నల్గొండ జిల్లా ఎమ్మెల్సీ మంకెన కోటిరెడ్డి హార్జ నాయక్ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అంగోతూ హర్జ కుమారులు మురళీ - హరి, అల్లుడు జలెందర్, బి.ఆర్.యస్ సీనియర్ నాయకులు బాబూరావునాయక్, మాజీ సర్పంచ్ సంధ్యరాము నాయక్, మనాదిపురుషోత్తం యాదవ్, రామావత్ భీమ, చంద్రమౌళి, రమేష్, హతీరం, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఒకే దేశం ఓకే ఎన్నిక పై ప్రతి కార్యకర్త కృషి చేయాలి



నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ : ఒకే దేశం ఒకే ఎన్నికపై కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దృష్టి సారిస్తున్న నేపథ్యంలో ప్రతి బిజెపి కార్యకర్త ప్రజలకు అర్థమయ్యేలా కృషి చేస్తూ మద్దతు కోరాలని బిజెపి జిల్లా కన్వీనర్ సాతులూరి హనుమంతరావు కోరారు. సోమవారం స్థానిక బిజెపి కార్యాలయంలో ఒకే దేశం ఒకే ఎన్నికపై బిజెపి పట్టణ అధ్యక్షులు కొణతం నాగిరెడి అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా హనుమంతరావు మాట్లాడుతూ ఒకే దేశం ఒక ఎన్నిక వలన భారతదేశం యొక్క ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బాల వెంకటేశ్వర్లు, పార్ధనబోయిన విజయ్‌కుమార్, సంకలమద్ది సత్యనారాయణరెడ్డి, తాళ్ల నరేందర్‌రెడ్డి, ఆకుల జగతయ్య,చింతకుంట్ల రాజేష్‌రెడ్డి, తాళ్లూరు రమేష్‌నాయుడు, ఉరిమళ్ల రామ్మూర్తి,జూలూరు అశోక్,అంబటి నాగేశ్వర రావు,పుల్లెంల సతీష్, కాలం నాగయ్య, వేము శంకర్‌రెడ్డి, పరమేశ్వర్‌రె డ్డి, గంధం శావయ్య, బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, కాల్వ సైదులు, కాంపల్లి నారాయణరెడ్డి పాల్గొన్నారు.

# ప్రతి కవికి సామాజిక లక్ష్యం ఉండాలి

## స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి

### కవులకు ఉగాది పురస్కారాలు





చిట్యాల, మేజర్‌న్యూస్ : విశ్వావసు నామ సంవత్సర ఉగాది సందర్భంగా ప్రమోద సాహితీ సంస్థ ఆధ్వర్యంలో చిట్యాల పట్టణ కేంద్రంలోని కనకదుర్గ దేవాలయం వద్ద ఆదివారం కవి సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి హాజరై మాట్లాడుతూ ప్రతి కవికి సామాజిక లక్ష్యం ఉంటుందని కవిగా నిలదొక్కుకోవడానికి చాలా శ్రమించాలని అప్పుడే సమాజంలో ఉన్న రుగ్మతలను పోగొట్టడానికి తన రచనలు చైతన్య పరుస్తాయని అన్నారు. రిటైర్డ్ సివిల్ జడ్జి కుకుడాల లక్ష్మణ్ మాట్లాడుతూ కవులు పేద ప్రజల పక్షాన నిలబడి వారి అభ్యున్నతి కోసం కవితలు రాయాలని అన్నారు. చిట్యాల పట్టణానికి చెందిన డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి సాహిత్యం పట్ల ఉన్న మక్కువతో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గా బాధ్యతలు నిర్వహిస్తూ అదనంగా సామాజిక చైతన్యాన్ని కలిగించే రచనలు చేస్తూ రాష్ట్రంలోనే ప్రముఖ సాహితీ వేత్తగా వెలుగొందడం చిట్యాలకే గర్వకారణం అని అన్నారు. ప్రమోద సాహితీ సంస్థ గత 30 సంవత్సరాలుగా కవి సమ్మేళనాలు నిర్వహిస్తుందని అన్నారు. ప్రమోద సాహితీ సంస్థ అధ్యక్షులు కందిమల్ల కృష్ణారెడ్డి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో ఉగాది పురస్కారాలకు ఎంపికైన డాక్టర్ సాగర్ల సత్తయ్య ,పాటి మోహన్ రెడ్డి, సర్దార్ బహదూర్ సింగ్ మిర్యాల ప్రకాష్ లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నర్రా వినోద మోహన్ రెడ్డి, కనకదుర్గ దేవస్థానం చైర్మన్ మారగొని ఆంజనేయులు, ఆర్యవైశ్య సంఘం మాజీ జిల్లా అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు జిట్ట నగేష్, పోకల దేవదాసు, బెల్లి సత్తయ్య, తెలంగాణ సాహితీ ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు కుక్కుడాల గోవర్ధన్, ప్రమోద సాహితీ సంస్థ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి కోమటిరెడ్డి రవీందర్ రెడ్డి, తాడూరి చంద్రం, నర్రా బిక్షం రెడ్డి, సిలువేరు కృష్ణ ,సిలువేరు నరసింహ, కాసుల ఆంజనేయులు, గంజి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని శవం లభ్యం

బొమ్మలరామారం, మేజరన్యూస్ : మండలంలోని ఖాజీపేట గ్రామ శివారులో షామీర్‌పేట వాగులో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైందని స్థానిక ఎస్ఐ బుగ్గ శ్రీశైలం తెలిపారు. మృతుడు డొంకెన కిష్టయ్య వ్యవసాయ బావి ప్రక్కన మృతి చెందినట్లు గుర్తించారు. చేపలు పట్టడానికి వాగులో దిగినట్లు ఈతరాక మునిగిపోయినట్లుగా అనుమానిస్తున్నామని అన్నారు. మృతుడు నలుపురంగు ప్యాంటు, పెసర రంగు టీ షర్టు ధరించి ఉన్నారని తెలిపారు.



# ఘనంగా రంజాన్ వేడుకలు



హుజూర్‌నగర్‌రూరల్, మేజర్‌న్యూస్ ః హిందూ ముస్లింలు ఐక్యంగా ఉంటూ సోదరభావంతో కలిసిమెలిసి ఆనందంగా మెలగాలి గౌడ సొసైటీ అధ్యక్షులు,19 వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వల్లపుదాసు కృష్ణగౌడ్ అన్నారు. సోమవారం రంజాన్ పర్వదినం సందర్భంగా పట్టణంలోని ఈద్గాలో రంజాన్ ప్రత్యేక ప్రార్ధనల్లో పాల్గొన్న ముస్లిం సోదరులను ఆయన ప్రతి ఒక్కరిని కలిసి ఆలింగనం చేసుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలియ జేశారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,మైనార్టీ నియోజకవర్గ ప్రెసిడెంట్ షేక్ సైదా,డిసిసి ఉపాధ్యక్షులు మన్సూర్ అలీ, షేక్ బాజీవుల్లా,షేక్ బిక్కన్,రఫీ, టిడిపి నాయకులు షేక్ అలీ, ఎస్‌డి నజీర్, షేక్ జానీపాషా,అబ్దుల్, మీరాభాషా,ఖాసీం, యూసఫ్, రసూల్,ఖాజా మొయినుద్దీన్ సలీం,అహ్మద్,రజాక్‌బాబా,జిలానీ,పాషా, సాధిక్, షోయబ్ పాల్గొన్నారు.

**హుజూర్‌నగర్ రూరల్ ః** రంజాన్ పర్వదిన వేడుకలను ముస్లిం సోదరులు



సోమవారం ఘనంగా జరుపుకున్నారు. స్థానికంగా ఉన్న ఈద్గాలో ముస్లిం మతపెద్ద ముఫ్తీ మొహమ్మద్ గౌసుద్దీన్‌తో పాటు ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా గౌసుద్దీన్ మాట్లాడుతూ అల్లా దయతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయు రారోగ్యాలతో జీవించాలన్నారు.కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు ఎం.డి అజీజ్ పాషా, ఎం.ఏ అబ్దుల్ మజీద్, షేక్ బాజీవుల్లా, నసీర్ అహ్మద్, సయ్యద్ రఫీ, మన్సూర్ అలీ, రజాక్‌బాబా, సైదా,బిక్కన్‌సాబ్, మహమ్మద్ జిలాని,అష్రఫ్‌అలీ,రషీద్,షేక్ మోహిన్, సలావుద్దీన్, లతీఫ్, రహీం, జానీ,పాషా,బాబా పాల్గొన్నారు.

**మిర్యాలగూడ టౌన్ ః** రంజాన్ పండుగ పర్వదినం సందర్భంగా స్థానిక



శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పట్టణంలోని బంగారు గడ్డలోని మజీద్, అవంతిపురం గ్రామంలో గల ఈద్గా వద్ద ఈద్ ఉల్ ఫితర్ పండుగలో భాగంగా ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్ధనలు చేసినంతరం ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంకర్‌నాయక్, పట్టణ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, బిఎల్‌ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

**మిర్యాలగూడ టౌన్ ః** బిఆర్‌ఎస్ అధినేత,మాజీ సిఎం కేసీఆర్ వె న్నంటే



మైనార్టీలంతా ఉన్నారని బిఆర్‌ఎస్ యువనేత, ఎన్బీఆర్ ఫౌండేషన్ చైర్మన్ నలమోతు సిద్ధార్థ అన్నారు. రంజాన్ పండుగ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదరసోదరీమణులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ పండుగ సందర్భంగా పట్టణంలోని బంగారుగడ్డ ఈద్గా, అవంతిపురంలోని ఈద్గా వద్ద నిర్వహించిన ప్రత్యేక ప్రార్ధనల్లో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవంతీపురం ఈద్గా అభివద్ధికి గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం అవవసరమైన నిధులను మంజూరు చేసిందన్నారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర హ్యూమన్ రైట్స్ ఢి ఫెండర్ అమీద్ షేక్ పాల్గొన్నారు.

**చౌటుప్పల్ ః** పట్టణంలోని రంజాన్ వేడుకలను ముస్లిం సోదరులు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు ముస్లిం సోదరుల కు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ముస్లిం సోదరులకు అయాన్ష్ భార్గవ్ సేవా ట్రస్ట్ తరపున మజ్జిగ ప్యాకెట్స్ పంపిణీ చేశారు.కార్యక్రమంలో ఈద్గా కమిటీ అధ్యక్షుడు బాబా షరీఫ్,రామాలయం కమిటీ అధ్యక్షులు మురళీ, గంగారం పాల్గొన్నారు.

**గరిడేపల్లి ః** మండలంలోని పొనుగోడు గ్రామంలో రంజాన్ వేడుకలను ముస్లిం సోదరులు సోమవారం ఘనంగా జరపుకున్నారు. గ్రామంలోని ఈద్గాలో ముస్లింలు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు అల్లా దయతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా ముస్లింలు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు జానీ,నాగుల్,రఫీ, రుతిన్, నజీర్, దస్తగిరి, అజీత్,భాషా,నహీం,సైదా పాల్గొన్నారు.

ఫోటో రైటప్ ః రంజాన్ వేడుకలలో పాల్గొన్న మార్కెట్ చైర్మెన్

**తుంగతుర్తి ః** ముస్లిం సోదరుల పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మెన్ తీగల గిరిధర్‌రెడ్డితో పాటు మరికొంతమంది నాయకులు సోమవారం మండల కేంద్రంలోని ఈద్గాలో ముస్లిం మత పెద్దలను, ముస్లిం సోదరులను కలిసి ఒకరికొకరు ఆలింగనం చేసుకోని శుభాకాంక్షలు తెలిపారు. విలువైన సేవ నియమాలను పాటిస్తూ దాన ధర్మములు చేస్తూ పేదల ఆకలి తీర్చే పండుగ రంజాన్ అని అన్నారు. ఈ సందర్భంగా హిందు ముస్లింలు కలిసి మెలిసి సోదరా భావం సమానత్వం సమైక్యత స్ఫూర్తిని నింపే విధంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మండల పార్టీ అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ చింతకుంట్ల వెంకన్న, యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా స్టేట్ కోఆర్డినేటర్ కొండ రాజు, మత గురువు మౌలానా, మైనార్టీ మండల అధ్యక్షులు జాన్ సార్, లాలు, జాన్, మజీద్, మౌలానా అబ్దుల్ అహద్, దస్తగిరి, జానీ భాషా, ఉస్మాన్, అటల్ పీరా, షబ్బీర్, అబ్దుల్, హమీద్, ముస్తఫా, కరీం, అక్రమ్, తుంగతుర్తిగ్రామ శాఖ అధ్యక్షుడు ఉప్పుల రాంబాబు, అన్నారం మాజీ సర్పంచ్ మిట్టకడుపుల అనూకు, గ్రామశాఖ అధ్యక్షుడు కుంచాల ప్రవీణ్‌రెడ్డి, దొంగరి సోమయ్య, పెద్దబోయిన అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీకి శుభాకాంక్షలు తెలిపిన పలు పార్టీల నాయకులు



మునుగోడు, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ఎమ్మెల్యే కోట ఎమ్మెల్సీ ఎన్నికల్లో సీపీఐ పార్టీ తరపున నూతనంగా ఎన్నికైన మునుగోడు మండలం ఎలగలగూడెం గ్రామానికి చెందిన నెల్లికంటీ సత్యంను సోమవారం తన స్వగృహమున మునుగోడు మండలానికి చెందిన బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకే ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కలిసిన వారిలో బిఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మారగోని అంజయ్య గౌడ్, ఎలగలగూడెం తాజా మాజీ ఉప సర్పంచ్ మేకల శ్రీనివాస్ రెడ్డి, పలివేల తాజా మాజీ సర్పంచ్ గజ్జల బాలరాజు, ఎల్లంకి శ్రీశైలం, యడవల్లి సురేష్ కుమార్, సురిగి లింగ స్వామీ తదితరులు ఉన్నారు.

తెలంగాణ రాష్ట్ర ఎమ్మెల్యేల కోటాలో సిపిఐ పార్టీ నల్లగొండ జిల్లా కార్యదర్శి నూతన ఎమ్మెల్సీగా ఎన్నికైన నెల్లికంటి సత్యంని మండలంలోని ఎలగల గూడెంలో తన స్వగృహమున సోమవారం మునుగోడు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు సత్యంకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మునుగోడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు, మాజీ జెడ్పిటిసి జాజుల అంజయ్య గౌడ్, చండూర్ మార్కెట్ చైర్మన్ దోటి నారాయణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుంభం చేన్నారెడ్డి, మాజీ సర్పంచులు జాల వెంకన్న, తాటికొండ సైదులు, నకిరికంటి యాదయ్య, జక్కల శ్రీను, జాజుల సత్యనారాయణ, జాజుల స్వామి, నడింపల్లి యాదగిరి, కాంగ్రెస్ నాయకులు మేడి యాదయ్య, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మందుల సైదులు, రామ్ రెడ్డి, బొల్లం మహేష్, తీగల స్వామి,ముంత హేమంత్, బీసం కృష్ణ, జక్కలి మల్లేష్ పాల్గొన్నారు.



## గణపతి దేవుడికి అంబటి కర్ర దంపతులు

# వెండి దండ బహూకరణ




కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ పట్టణంలోని సాయిబాబా థియేటర్ బజార్‌లో ఉన్న విజయ గణపతి దేవాలయంలో కొలువుదీరిన గణనాథునికి కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపిటిసి అంబటికర శ్రీనివాస్, పద్మ దంపతులు లక్షకు పైగా విలువ చేసే తులం వెండితో తయారుచేసిన దండను ఉగాది పండుగ సందర్భంగా ఆదివారం ఆలయ కమిటీ వారికి అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు జరిపి దండను స్వామి వారి మెడలో అలంకరింపజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు బొలిశెట్టి కృష్ణయ్య, కందరబోయిన వీరస్వామి, అంబటికర శ్రీనివాస్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# సమాజ అభివృద్ధికి దోహదపడే విధంగా రచనలు ఉండాలి



చిట్యాల, మేజర్‌న్యూస్ : నేటి రచనలు సమాజ అభివృద్ధికి దోహదపడే విధంగా ఉండాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య లు అన్నారు. చిట్యాల లో సోమవారం నాడు డివైయఫ్ఐ, యస్‌యఫ్ఐల ఆధ్వర్యంలో పలు రంగాల్లో ప్రతిభ గల వారిని గుర్తించి సన్మానం చేయటం జరిగింది. ఈ సందర్భంగా యూనివర్సిటీ నుంచి గోల్డ్ మెడల్ సాధించి, ప్రభుత్వ గెజిటెడ్ లెక్చరర్ గా ఉద్యోగం పొందిన వట్టిమర్తి గ్రామానికి చెందిన నర్రా ప్రవీణ్ రెడ్డి, ప్రమోధ సాహితీ సమితి ద్వారా ఉగాది పురస్కారం అందుకున్న సీనియర్ జర్నలిస్టులు, కవి, రచయితలు పాటి మోహన్ రెడ్డి, మిర్యాల ప్రకాష్, ఉపాధ్యాయ వృత్తి నుండి లెక్చరర్‌గా ఉద్యోగం పొందిన దాసరి శ్రీరాములు, పలు సేవా కార్యక్రమాలు చేసి మనం ఫౌండేషన్ ద్వారా డాక్టరేట్ అవార్డు పొందిన బొడ్డు బాబురావు లను శాలువాలతో సన్మానించారు. పలు రంగాల్లో ప్రతిభ చూపిన వారికి ప్రభుత్వం తగిన ప్రోత్సాహం కల్పించాలని కోరారు. సన్మాన గ్రహితలు నర్రా ప్రవీణ్ రెడ్డి, పాటి మోహన్ రెడ్డి, మిర్యాల ప్రకాష్‌లు మాట్లాడుతూ తెలివి తేటలు ఎవరి సొత్తు కాదని, ఏ రంగమైనా కష్టపడిన వారికి తగిన ఫలితం ఉంటుందని అన్నారు. సేవలకు గుర్తించి సన్మానం జరిపే యువజన, విద్యార్థి విభాగాల నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం నాయకులు బొబ్బిలి సుధాకర్ రెడ్డి, బూరుగు గోపి, ఐతరాజు యాదయ్య, గాదె ఎల్లేష్, సిపిఎం నాయకులు శీలా రాజయ్య, ఏళ్ల మారయ్య, సిలివేరు యాదయ్య, గోధుమగడ్డ వెంకట్ రెడ్డి, తిరుపతి, నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కవి సమ్మేళనం కార్యక్రమం



మిర్యాలగూడ టౌన్, మేజర్ న్యూస్ ః శ్రీ విశ్వావసు నామ ఉగాది పండుగ సందర్భంగా విద్యానగర్‌లోని వర సిద్ధి వినాయక దేవాలయంలో మిర్యాలగూడ సాంస్కృతిక కళా కేంద్రం, శ్రీవినాయక సేవా సంస్థ సంయుక్త నిర్వహణలో పులి కృష్ణ మూర్తి శర్మ వారిచే పంచాంగ పఠనం నిర్వహించడం జరిగింది. అనంతరం తడకమల్ల రామచంద్రరావు అధ్యక్షతన కవి సమ్మేళనం నిర్వహించడం జరిగింది.

# ఎన్నికల హామీల అమలుపై కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టి పెట్టాలి

## – మాజీ జడ్‌పిటిసి కొప్పుల సైదిరెడ్డి



హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ ః రాష్ట్రంలోని సిఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రైతులకు, కౌలు రైతులకు, వ్యవసాయ కూలీలకు, ఆటో కార్మికులకు, ఉద్యోగులకు, మహిళలకు, యువకులకు, నిరుద్యోగులకు ఇచ్చిన ఎన్నికల హామీల అమలుపై దృష్టి పెట్టాలని మాజీ జడ్‌పిటిసి కొప్పుల సైదిరెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల పరిధిలోని కరక్కాయలగూడెం గ్రామంలో జరిగిన బిఆర్‌ఎస్ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అబద్ధపు హామీలతో అధికార పీఠంపై కూర్చున్న సిఎం రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చి 15 నెలలు కావస్తున్నా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల వాగ్ధానాలైన ఆరుగ్యారెంటీలు, 420 హామీలను అమలు చేయకుండా తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. ఆదివారం హుజూర్‌నగర్ లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం సందర్భంగా సిఎం స్థాయిలో ఉండి అబద్ధపు మాటలను అసత్య ప్రచారాన్ని చేయడం చాలా దుర్మార్గమని ఆయన వాపోయారు. ఇప్పటి వరకు అమలు చేయని రైతు రుణమాఫీని పూర్తి చేశామని, రైతుభరోసా నగదు ఇచ్చేసామని, అందరికి గ్యాస్ సబ్సీడీలు ఇస్తున్నామని, అన్నిరకాల సన్న ధాన్యం పండించిన రైతులకు బోనస్ చెల్లిస్తున్నామని పచ్చి అబద్ధాలు మాట్లాడటం వారి దిగ జారుడు రాజకీయానికి నిదర్శనమన్నారు. గత పది సంవత్సరాల బిఆర్‌ఎస్ ప్రభుత్వంలో ప్రాజెక్టులు కట్టకపోతే వరిధాన్యం దిగుబడిలో తెలంగాణ దేశంలోనే నెంబర్ వన్ స్థానానికి ఎలా ఎదిగిందో కాంగ్రెస్ పెద్దలు తెలంగాణ సమాజానికి సమాధానం చెప్పాలన్నారు. వ్యవసాయం పట్ల మాజీ మంత్రి జగదీశ్వర్‌రెడ్డి దూరదృష్టి వలన వరి దిగుబడిలో తెలంగాణ రాష్ట్రంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా మొదటి స్థానంలో ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వాహకం వలన వ్యవసాయ రంగం సంక్షోభంలో పడి 466 మంది రైతులు ఇప్పటికే ఆత్మహత్య చేసుకున్నారన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజా క్షేత్రంలో భంగపాటు తప్పదన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కీత జయమ్మ ధనమూర్తి, మాజీ వైస్ ఎంపిపి మల్లేపల్లి వీరబాబు, మండల రైతు సంఘం అధ్యక్షులు చింతకుంట్ల శ్రీను, బిఆర్‌ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు కీత కృష్ణమోహన్, నరసింహా రావు పాల్గొన్నారు.

# లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత డయాబెటిక్ శిబిరం




నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ః లయన్స్‌క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల వారి ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని ప్రాథమిక పాఠశాల నందు క్లబ్ అధ్యక్షులు జిలకర్ర రామస్వామి అధ్యక్షతన ప్రజలకు ఉచిత డయాబెటిక్ శిబిరాన్ని నిర్వహించారు. కాగా ఉచిత డయాబెటిక్, బీపీ పరీక్షలతో పాటు వెయిట్ మిషన్‌తో బరువులను లయన్స్‌క్లబ్ జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు రామస్వామి, చల్లా ప్రభాకర్‌రెడ్డి, లయన్స్‌క్లబ్ డిస్ట్రిక్ చైర్ పర్సన్ బట్టు మధులు మాట్లాడుతూ లయన్స్‌క్లబ్ నిరంతరం పేద ప్రజలుక సేవచేయడమే మార్గంగా పనిచేస్తుందన్నారు. సేవలను పేద ప్రజలు ఉపయోగించుకుని ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపాలని కోరారు. ఉచిత దయా బెటిక్ శిబిరంలో దాదాపు 130 మందికి షుగర్, బీపీ పరీక్షలు బరువులను ఉచితంగా నిర్వహించడం జరిగింది. ఉచిత పరీక్షలు నిర్వహించిన లయన్స్‌క్లబ్ సభ్యులను, ల్యాబ్ రవి, మాజీ ఎంపిటిపి పోరెడ్డి రామిరెడ్డి పద్మ, కొణతం ప్రతాపరెడ్డి, పోరెడ్డి శ్రీరామ్‌రెడ్డి, గజ్జల కోటేశ్వరరావు, వెంకన్న, శ్రీను, పోరెడ్డి రామిరెడ్డిలు ఉచితంగా సేవలను అందించడం పట్ల క్లబ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి, కందిబండ శ్రీనివాసరావు, చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి, కర్రీ సూర్య నాయణరెడ్డి, చిత్రం విశ్వనాథ్, మూలగుండ్ల వెంకట్‌రెడ్డి, బసవ కోటేశ్వర రావు, చిలకరాజు శ్రీను పాల్గొన్నారు.

# వైద్య విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు ఘన సన్మానం



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ ః పట్టణంలోని విద్యానగర్ కాలనీ అభివృద్ధి కమిటీ కార్యాలయ భవనంలో సోమవారం వైద్య విద్యను అభ్యసిస్తున్న కాలనీకి చెందిన విద్యార్థులను విద్యానగర్ కాలనీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు అభివృద్ధి కమిటీ సభ్యులు మాట్లాడుతూ వైద్యులు దేవుడితో సమానమని అనే సూక్తిని నిజం చేసే విధంగా ఈ వృత్తిని ఎంచుకున్న ప్రతి ఒక్కరు రోగులకు చక్కటి వైద్య సేవలందించాలన్నారు. సేవా ధృక్పథంతో ముందుకు సాగాలని సూచించారు. వైద్య విద్యలో రాణించేందుకు అవసరమైన సలహాలు, సూచనలను ఇతర విద్యార్థులకు కూడా అందించాలని తెలిపారు. వైద్య సేవలను డబ్బుతో ముడిపెట్టకుండా పేద ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో విద్యానగర్ కాలనీ అభివృద్ధి కమిటీ ప్రధాన కార్యదర్శి ముత్యాల హన్మంతరెడ్డి , అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మండలోజు సుభాష్‌చంద్రచారి, వనంరాజు, అయ్యడపు ప్రతాపరెడ్డి, కొంపెల్లి వెంకటరెడ్డి, ప్రభాకరచారి, నరసింహారెడ్డి, సంజీవరెడ్డి, సంపూర్ణచారి, భూపాల్, శ్రీనివాస్, సదానందచారి, వెంకటేష్, సూర్యనారాయణ, గోపాల్, సత్తిరెడ్డి, పూర్ణచంద్రరావు, కిషోర్, మల్లేష్, శ్రీహరి, నరసింహా, రామనర్సమ్మ, మమత, శ్రీలత, కిషోర్, జ్యోతి, పుష్ప, శోభారాణి, మహేశ్వరీ పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో పత్రికల విలువలు పెంచాలి

## – ప్రెస్ అకాడమి చైర్మన్ కె.శ్రీనివాస్‌రెడ్డి



హుజూర్‌నగర్‌రూరల్, మేజర్‌న్యూస్ ః ప్రజాస్వామ్యంలో పత్రికల విలువలు పెంచాలని ప్రెస్ అకాడమి చైర్మన్ కె.శ్రీనివాస్‌రెడ్డి కోరారు. ఈ నెల 30వ తేదీన సిఎం రేవంత్‌రెడ్డి పర్యటన సందర్భంగా విచ్చేసిన ఆయనను పట్టణంలోని మంత్రి ఉత్తమ్ నివాసంలో ఇండియన్ జర్నలిస్టు యూనియన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో పూలమాలలు, శాలువాతో ఆత్మీయ సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థకు ఫోర్త్ ఎస్టేట్‌గా పిలవబడే జర్నలిజం ఎంతో పవిత్రమైనదన్నారు. జర్నలిజంలో విలువలు కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. సమాజంలో నిజాయితీగా, నిర్భయంగా వార్తలు రాయాలన్నారు. దేశంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి దేశవ్యాప్త పోరాటాలు చేయడానికి ఇండియన్ జర్నలిస్టు యూనియన్ నిరంతరం పనిచేస్తుందన్నారు. దేశంలో జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండించారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్షులు కోల నాగేశ్వరరావు, దేవరం రామిరెడ్డి, వెంకటరెడ్డి, శేషంరాజు, బసవోజు శ్రీనివాసచారి, కీత రామనాథం, రావుల రాజు, కోమరాజు అంజయ్య, ఇందిరాల రామృష్ణ పాల్గొన్నారు. అనంతరం సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్, సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు ప్రెస్ అకాడమి చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డిని ఆత్మీయ సన్మానం చేశారు.

# కీతవారిగూడెం గ్రామాన్ని మండలంగా ప్రకటించాలి

గరిడేపల్లి, మేజర్ న్యూస్ః మండలంలోని కీతవారిగూడెం గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలని ప్రజాకళాకారుడు బాదె నరసయ్య సోమవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం హుజూర్‌నగర్‌లో జరిగిన బహిరంగ సభలో సిఎం రేవంత్‌రెడ్డి ఆరుట్ల కమలాదేవి, చాకలి ఐలమ్మ, దొడ్డి కొమరయ్య, ధర్మభిక్షం, భీంరెడ్డి నర్సింహారెడ్డి వంటి కమ్యూనిస్టుల త్యాగాలు మరువలేనివని ఉద్యమాలకు నల్లగొండ త్యాగాల జిల్లా అని కొనియాడారన్నారు.

# ఘనంగా రంజాన్ పర్వదిన వేడుకలు



చండూరు, మేజర్‌న్యూస్ : మున్సిపాలిటీలోని ఈద్గా వద్ద రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అలాగే వక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లుకు వ్యతిరేకంగా ముస్లింలు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. అనంతరం మత గురువు ముజాహిద్ మాట్లాడుతూ దివ్య ఖురాన్ ముస్లింల పవిత్ర గ్రంథం అని ఈ మాసంలో ఆవిర్భవించిందని అన్నారు. ఈ రంజాన్ పండుగ సమస్త మానవాళికి శాంతి చేకూర్చాలని ప్రార్థిస్తూ, మత సామరస్యానికి ప్రతీక అని, క్రమశిక్షణ, దాతృత్వం, ధర్మనిబద్ధత, ధార్మిక చింతనల కలయికే రంజాన్ పండుగ అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మాజి సర్పంచ్ కోడి గిరిబాబు, నల్లగంటి మల్లేశం, గండూరి జనార్ధన్, కమ్రుద్దీన్, కరెంటు షరీఫ్ పాష, యం.డి.నిరంజన్ అలీ (లైన్‌ఇన్ స్పెక్టర్), సయ్యద్ జావిద్, జిన్నా, లతీఫ్, షజ్జు పాష, ఎజాస్, ఖలీల్, రహీం బాబా, హైమద్ పాల్గొన్నారు.

**మునుగోడు :** మతసామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ అని యువజన కాంగ్రెస్



నల్గొండ జిల్లా అధ్యక్షుడు మేకల ప్రమోద్ రెడ్డి అన్నారు. సోమవారం రంజాన్ పండుగ సందర్భంగా మునుగోడు పట్టణ కేంద్రంలోని ఈద్గా వద్ద జరిగిన రంజాన్ వేడుకలలో పాల్గొని ముస్లీమ్ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఒకరికొకరు ఆలయ్ బలాయ్ ఇచ్చుకుంటూ ముస్లిం సోదరులు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మాజీ జిల్లా అధ్యక్షుడు పాల్వాయి జితేందర్ రెడ్డి, మునుగోడు మాజీ సర్పంచ్ పందుల నర్సింహా,మండల కాంగ్రెస్ నాయకులు సింగం గిరి, జిట్టగొని సైదులు, గ్రిగొరి, పందుల గంగాధర్, కురుపాటి సాగర్, దుబ్బ రవి, యసరాని దినేష్,మునుగోటి సాయి, పాలకూరి మహేష్, సందీప్, ప్రభాకర్, ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**భూదాన్‌పోచంపల్లి :** భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలో సోమవారం ఈద్–



ఉల్–ఫితర్ (రంజాన్) పర్వదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక ఈద్గా వద్ద ప్రత్యేక నమాజు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మసీదు ఇమామ్ అబ్దుల్ సమద్ ముఫ్తి, మసీద్ కమిటీ అధ్యక్షులు సయ్యద్ ఇబ్రహీం అలీ, ఉపాధ్యక్షులు మహమ్మద్ షరీఫ్, మహమ్మద్ అలీ పుల్లా, సయ్యద్ సాదిక్, సయ్యద్ అజ్జు, మహమ్మద్ జహంగీర్, సయ్యద్ ఏజాస్, రసూల్, సయ్యద్ అబ్బాస్, నదీమ్, అన్వార్, జమీల్, అక్బర్, హైమద్, వహీద్, గాలిబ్ సాహెబ్, జబ్బార్ పాల్గొన్నారు.

**రాజపేట :** రాజపేట మండల వ్యాప్తంగా రంజాన్ పండుగను ముస్లిం సోమవారం



ఘనంగా జరుపుకున్నారు. ఈద్గాల వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మతసామరస్యానికి ప్రతీకగా హిందువులు ముస్లింలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. రాజాపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, సిపిఎం మండల కార్యదర్శి చిగుళ్ల లింగం పాల్గొని ఈద్గా వద్ద ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు ఎండి. యూసుఫ్, తయ్యబ్ అలీ, గోరేమియా, సలావుద్దీన్, జాంగిర్, ఫయాజ్, అషు, యాకూబ్, అజ్గర్ పాషా, కరీం, యాకూబ్, ఆబిద్, జలీల్, మద్దుమ్, అజ్గర్, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

**కోదాడ :** అల్లా ఆశీస్సులతో సమాజంలో శాంతి సామరస్యాలు ఐక్యత సోదర





భావాలు పెంపొందాలని కోదాడ పెద్ద మసీదు ఇమామ్ మౌలానా అబ్దుల్ ఖాదీర్ రషాదీ అన్నారు. సోమవారం కోదాడ పట్టణంలోని ఈద్గాలో రంజాన్ పర్వదినం సందర్భంగా సామూహిక ప్రార్ధనలు నిర్వహించి మాట్లాడారు. రంజాన్ మాసం లో ఆచరించిన ఉపవాస దీక్షల స్ఫూర్తితోనే అందరూ తమ జీవితాన్ని పరిపూర్ణంగా గడపాలన్నారు. దివ్య ఖురాన్ ఆవిర్భవించిన మాసం రంజాన్ మాసం అని, రంజాన్ మాస దీవెనలు ప్రజలందరికీ కలగాలన్నారు.రంజాన్ మాసంలో ఉపవాస దీక్షకులకు మతాలకు, కులాలకు అతీతంగా ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేసిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ప్రార్ధనల అనంతరం ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఆనందోత్సవాలు వ్యక్తం చేశారు. రంజాన్ పండుగ సందర్భంగా ఈద్గా వద్ద సామూహిక ప్రార్ధనలో ఉన్న ముస్లిం సోదరులకు కాంగ్రెస్, బీఆర్ఎస్, బిజెపి, సిపిఎం తదితర రాజకీయ పక్షాల నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు, పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మహబూబ్ జానీ, ఎర్నేని బాబు,బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు షేక్ నయీమ్, బొలిశెట్టి కృష్ణయ్య, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

**యాదగిరిగుట్ట :** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలో సోమవారం



రంజాన్ పండుగను పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఈద్గ వద్ద ప్రత్యేక ప్రార్ధనలు చేపట్టారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

**నూతనకల్ :** మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలోని ముస్లిం సోదరులు రంజాన్ పండుగను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు మండల కేంద్రంలోని ఈద్‌గాకు వెళ్లి సామూహిక ప్రార్ధనలు నిర్వహించారు. అనంతరం మత పెద్దలు పండుగ ప్రత్యేకతను, ప్రవచనాలను తెలియజేశారు. ముస్లిం సహోదరులు ఒకరికి ఒకరు ఆలింగన ము చేసుకొని ఈద్‌గా పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్ర మంలో ముస్లిం సోదరులు జహంగీర్, షకీల్, ఫజ్జుల్లా, మహమూద్, రజాక్ పాల్గొన్నారు.



**నూతనకల్ :** మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలోని



ముస్లిం సోదరులకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి సోమవారం రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెల రోజుల పాటు కఠిన ఉపవాస దీక్షలు చేసి, పవిత్ర గ్రంథం అయిన కురాన్ ను పటించి, ఉపవాస దీక్ష అనంతరం జకాత్ పేరుతో సాటివారిని ఆదుకునే దయా గుణాలకు,భక్తిశ్రద్ధలకు ప్రతిరూపమైన పండుగయే ఈ రంజాన్ పండుగ అని, సమాజంలో సోదర భావాన్ని, ఐక్యతను, సహృదయాన్ని పెంపొందించే పండుగ ఈ పండుగ అని అన్నారు. ముస్లిం సహోదరులందరూ ఈ పండుగను ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కళ్లెం కృష్ణారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి బంటు బద్రి, నాయకులు షేక్ ముజీబ్, సంగాని విద్యాసాగర్, వెంకన్న, బదావత్ వీరన్న పాల్గొన్నారు.

**నాగార్జునసాగర్ :** పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా పైలాన్ ఈద్గా వద్దకు వెళ్లి



మైనార్టీ సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన మాజీ కౌన్సిలర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఈరే కార్ రమేష్ జి.సల్లోజు శేఖరాచారి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల రోజులు ఉపవాసం ఉండి అతి పవిత్రంగా జరుపుకునే పండుగ రంజాన్ అని ఆయన అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం మైనార్టీ సోదరులకు చేదోడు వాదోడుగా ఉండేదని గుర్తు చేశారు. ఈద్గా వద్దకు బందోబస్తు కార్యక్రమంలో పాల్గొన్నటువంటి పట్టణ సిఐ శ్రీను నాయక్ ఎస్సై సంపత్ గౌడ్, పోలీసు సిబ్బంది పాల్గొని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు. మరియు మైనార్టీ సోదరులు అందరికీ రంజాన్ ఈద్ ముబారక్ చెప్పారు. అందరూ సుఖ సంతోషాలతో పండుగ జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హిల్ కాలని పైలాన్ కాలనీ మౌజాన్లు మసీదు పెద్దలు గౌస్ బాయ్ అలీ భాయ్ రషీద్ మక్సుద్ నజీర్ జహంగీర్ రజాక్ అలీ బాబా హబీబ్ హాజీ ఖాజా జానీ జిలాని రియాజ్ నజీర్ మహబూబ్ యూసుఫ్ పఠాన్ సలీం అహ్మద్ ఖాన్ సాబ్ తదితరులు పాల్గొన్నారు.

**చిట్యాల :** చిట్యాల పట్టణ కేంద్రంలో రంజాన్ వేడుకలను సోమవారం ముస్లిం





సోదరులు ఘనంగా నిర్వహించుకున్నారు ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన అనంతరం వివిధ పార్టీలకు చెందిన రాజకీయ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు, ఆర్యవైశ్య సంఘం జిల్లా మాజీ అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జడల చిన్న మల్లయ్య యాదవ్, మాజీ కౌన్సిలర్ బెల్లి సత్తయ్య, సిలివేరు శేఖర్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, సిపిఎం నాయకులు శీలా రాజయ్య, టిఆర్ఎస్ నాయకులు పొన్నం లక్ష్మయ్య, కూరెళ్ల లింగస్వామి, ఆగు అశోక్, కోనేటి ఎల్లయ్య తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఇళ్లలో చోరీలకు పాల్పడుతున్న నిందితుడిని అరెస్టు చేసిన సౌత్-ఈస్ట్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: ఇంట్లో చోరీలకు పాల్పడుతూ తప్పించుకుని తిరుగుతున్న ఘరనా నిందితుని నగర టాస్క్‌ఫోర్స్ సౌత్ –ఈస్ట్ జోన్ పోలీసులు పట్టుకుని,అతనివద్దనుంచి 20తులాల బంగారు అభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు నగర టాస్క్‌ఫోర్స్ అదన పు డి.సి.పి. అందె శ్రీనివాసరావు తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.....మల్లేపల్లికి చెందిన షేక్ సద్దామ్ హుస్సేన్ (32),కార్పెంటర్‌గా పనిచేస్తుంటాడు. ఇతను హబీబ్‌నగర్ పోలీస్ స్టేషన్ లో అనుమానస్పద షీటర్‌గా నమోదు అయి ఉన్నాడు.ఇతనిమీద ఇప్పటికే హుమాయున్‌నగర్,ఆఫ్జల్‌గంజ్, లాలాగూడ,నారాయణగూడ,సుల్తాన్‌బజారబంజారహిల్స్ పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు అయి ఉన్నట్లు,ఇతనిమీద 11 చోరీ కేసులు నమోదు అయినట్లు,ఇతను చోరీలు,గోల్డ్ చైన్లు,పిక్ పాకెట్లను దొంగిలించడంలో ఎంతో కీలక పాత్రను పోషించేవాడని అదనపు డి.సి.పి. తెలిపారు. గతంలో అరెస్టు అయి జైలుకు వెళ్ళి బెయిల్‌మీద వచ్చి, తిరిగి తన పాత అలవాట్లను ఏమాత్రం మార్చుకోకుండ చోరీలకు పాల్పడి,తప్పించుకుని తిరుగుతున్నాడని ఆయన తెలిపారు. తమ పోలీసులకు లభించిన విశ్వాసనీయమైన సమాచారం మేరకు మల్లేపల్లి చౌరస్తావద్ద దొంగిలించిన చైన్‌ను అమ్మేందుకు ప్రయత్నిస్తుండగా తమ పోలీసులు వలపన్ని అతన్ని పట్టుకుని,అతనివద్దనుంచి 20 తులాల బంగారు అభరణాలను స్వాధీనం చేసుకుని విచారణ నిమిత్తం అతన్ని హుమాయన్‌నగర్ పోలీసులకు అప్పగించినట్లు అదనపు డి.సి.పి. తెలిపారు. ఈ దాడి కేసులో సౌత్–ఈస్ట్ జోన్ ఇన్‌స్పెక్టర్ ఎస్. సైదాబాబు,హుమాయున్‌నగర్ ఇన్‌స్పెక్టర్ ఎస్.మల్లేష్,డి.ఐ. జి. బాలకృష్ణ,ఎస్.ఐ. ఎం. మధు,ఎస్.కె.కవిఉద్దీన్,మహ్మద్ అహ్మద్ పాష,పి.సి.లు ఆర విజయ్‌రాజ్ యాదవ్ టీమ్‌లు పాల్గొన్నారు.

## దళితుల సబ్ ప్లాన్ నిధులను వేరే దారిలో మళ్ళిస్తూ, దగా, చేస్తున్న రేవంత్ సర్కార్

**డా. పబ్బతి శ్రీకృష్ణ**



హైదరాబాద్/ మేజర్ న్యూస్: రాజ్యాంగ బద్ధమైన దళితుల హక్కుల కోసం,ఎన్నో ప్రజా పోరాటాలు చేసి సాధించుకున్న ఎస్సి, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను తెలంగాణా ప్రభుత్వం, ఇతర ప్రభు త్వ పథకాలకు మళ్లించి.. తమకు జీవన భృాఎతి లేకుండా గత 12 సంవత్సరాల నుండి రెండు ప్రభుత్వాలు ఎస్సి లకు అన్యాయం చేస్తూనే ఉన్నాయని, మాల మహానాడు జాతీయ అధ్యక్షులు డాక్టర్. పబ్బతి శ్రీకృాఎష్ణ విమర్శించారు. సోమవారం రవీంద్ర భారతి వద్ద పబ్బతి మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం తన, లోటు బడ్జెట్ ను సరి చేసుకోవవడానికి దళితుల సబ్ ప్లాన్ నిధులు ఇతర కార్యక్రమాలలకూ, వారి హామీలకు దళితుల నిధులు మళ్లించి ద్రోహం చేయడమే కాకుండా రేవంత్ ఎస్సి లని విడదీసి సోద్యం చూస్తున్నారని ఆరోపించారు. రేవంత్మో మొదటి నుండి దళితులను మోసం చేస్తూనే ఉన్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు. ఇదే అంశంలో రేవంత్ రెడ్డి సబ్ ప్లాన్ నిధుల దుర్వినియోగం పై గతం ప్రభుత్వాన్ని ప్రశ్నించిన తమరు దళితుల పట్ల ఎందుకు ఈ రకమైన వంచనకు దిగజారారో వెల్లడించాలని డా. పబ్బతి డిమాండ్ చేశారు. తక్షణమే దళితుల ప్రత్యేక నిధుల దుర్వినియోగంపై మాజీ హైకోర్టు న్యాయ వాది, మాజీ మానవ హక్కుల చైర్మన్ ప్రొఫెసర్ హరగోపాల్, ప్రజా సంఘాలతో ఒక కమిటీ వేసి మా నిధుల ఎక్కడ ఎట్ల దుర్వినియోగం చేశారో ఎస్సి లకు చెప్పాల్సిన తెలంగాణా ప్రభుత్వం పై, అదే విధంగా ఎస్సి ప్రజా ప్రతినిధులపై ఉందని మాల మహానాడు విజ్ఞప్తి చేస్తున్నదన్నారు. లేదంటే మీరు కూడా నూటికి నూరు పాళ్ళు మోసగాళ్లుగా ముద్ర పడిపోకుండా ఉండాలని దళిత ప్రజా ప్రతినిధులను హెచ్చరించారు.

## ‘కపిలవాయి’ సాహిత్య పురస్కారాల ప్రదానం

ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ : శతాధిక గ్రంథకర్త డాక్టర్ కపిలవాయి లింగమూర్తి 97వ జయంతి వేడుకను డా.కపిలవాయి లింగమూర్తి సాహిత్య కళాపీఠం (నాగర్‌కర్నూల్) ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో నిర్వహించారు.ఈ వేడుకలను సంస్థ ఉపాధ్యక్ష,కార్యదర్శులు– డా.కే.కృష్ణమూర్తి ,కపిలవాయి అశోక్‌బాబు నిర్వహించారు. గున్న అండాలమ్మ ఎడ్యుకేషన్, కల్చరల్‌సొసైటీ,రెడ్డి దుష్యంత్‌రెడ్డి (అమెరికా) సౌజన్యం అందిస్తున్నారు.పురస్కార గ్రహీతలు వీరే–ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి(2023),డాక్టర్ కొల్లోజు కనకాచారి(2024) ,కపిలవాయి కిశోర్‌బాబు,భార్గవీదేవి సాహిత్యపురస్కారగ్రహీతలు–వల్లభాపురం జనార్ధన(2023), వనపట్ల సుబ్బయ్య (2024).ఈ వేడుకకు ఆచార్య సాగి కమలాకరశర్మ సభాధ్యక్షత వహించారు.సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి మాజీ మంత్రి, దాసోజు శ్రవణ్ ఎమ్మెల్సీ,తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ,తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి నామోజు బాలాచారి,తల్లోజు ఆచారి, డా.గున్నరాజేందర్‌రెడ్డి, ఎన్.దిలీపాచారి, డా.సంగిశెట్టి శ్రీనివాస్ –అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా సుమారు 20మంది వర్ధమాన కవులు, కవయిత్రులతో కవిసమ్మేళనం నిర్వహించారు. వ్యాఖ్యాన కళాప్రవీణ పెద్దూరి వెంకటదాసు, ప్రముఖ కవి ఎస్వీ రఘువీర్ ప్రతాప్, డా.చందోజీరావులు కవిసమ్మేళనం నిర్వహించారు.

## రంజాన్ వేడుకల్లో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్ పల్లి మేజర్ న్యూస్.రంజాన్ పర్వదినం సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృాఎష్ణారావు వివిధ ప్రాంతాల్లో రంజాన్ ప్రార్ధనలో పాల్గొన్నారు.. ముందుగా కేపిహెచ్బి డివిజన్ 7వ ఫేస్ ఈద్గా నందు ప్రార్ధనలో పాల్గొన్నారు.. అనంతరం ఫతేనగర్ డివిజన్లోని అబ్దుల్ మాలిక్ నివాసం నందు ఏర్పాటు చేసిన రంజాన్ వేడుకల్లో పాల్గొన్నారు.. అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబియ గౌసుద్దీన్ నివాసము నందు రంజాన్ ప్రార్థనల్లో పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెలరోజులపాటు ఉపవాస దీక్షలు చేసిన ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో రంజాన్ పర్వదినాన్ని జరువుకుంటారన్నారు.. ఈ ప్రార్ధనలో పాల్గొని అల్లా కృాఎపకి పాత్రులవడం ఎంతో సంతోషాన్ని ఇచ్చింది అని అన్నారు.. అలాగే ప్రతి ఒక్కరు కూడా ఆ అల్లా దయతో వారు జీవితంలో అనుకున్న లక్ష్యాలను చేరుకొని.. సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.. ఈ కార్యక్రమంలో కెపిహెచ్బి డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు.. మేడ్చల్ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ గౌసుద్దీన్.. ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు...



## పర్వత్‌నగర్‌లో ఘనంగా రంజాన్ వేడుకలు



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : పవిత్రమైన రంజాన్ మాసంలో నెల రోజులపాటు కఠిన ఉపవాస దీక్షలు ఆచరించి ముగియడంతో సోమవారం రోజు రంజాన్ పండుగను ముస్లిం సోదరులు మసీదుల వద్దకు వెళ్లి ప్రార్ధనలు చేశారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకున్నారు. అనంతరం బీఆర్ఎ స్‌సీనియర్ నాయకులు జావిద్ షరీఫ్ బాబాకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.



## స్వరరాగావధానం



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :ఉగాది పర్వదినం సందర్భంగా అమెరికా కాలిఫోర్నియా లోని సిలి కాన్ ఆంధ్ర వారి యుగాది వేడుకలలో గరికిపాటి వెంకటప్రభాకర్ స్వరరాగావధానం కార్యక్రమం సుమారు రెండు గంటలపాటు అద్భుతంగా జరిగింది. ఈ సందర్భంగా ఆహుతులైన 500 మంది పైన ప్రేక్షకులు అవధాని గరికిపాటి వెంకట ప్రభాకర్ చేసిన స్వర రాగావధానం విని వులకించిపోయారు. ఈ స్వర రాగావధానంలో పృాఎచ్ఛకుల వివిధ అంశాల ప్రశ్నలకు అలవోకగా గానం చేస్తూ అవధాని గరికిపాటి వెంకట ప్రభాకర్ వినిపిస్తుంటే ప్రేక్షకులు అనేకసార్లు హర్షధ్వానాలతో ప్రభాకర్ ను ప్రశంసించారు. ఈ సందర్భంగా జరిగిన సభా కార్యక్రమంలో సిలికానాంధ్ర వ్యవస్థాపక అధ్యక్షుడు కూచిభోట్ల ఆనంద్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం స్వర రాగావధానంకే నికే తలమాన కమైనదని అవధాని గరికిపాటి వెంకట ప్రభాకర్ ను ప్రశంసించారు. సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ అవధాని గరికిపాటి వెంకట ప్రభాకర్ ను, స్వర రాగావధానంలో పాల్గొన్న పృాఎచ్ఛకులను సంస్థ తరఫున ఘనంగా సత్కరించారు. శాంతి కూచిభొట్ల అవధానకార్యక్రమానికి సంధానకర్తగా ఉండి కార్యక్రమం మరింతరక్తి కట్టించారు.

## బీజేపీ ఆధ్వర్యంలో... ఉగాది సంబురాలు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి చౌరస్తాలో బీజేపీ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం ఉగాది పండుగ సంబురాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ నేత వంశీధర్ రెడ్డి నేతృాఎత్వంలో ఉగాది పచ్చడి తయారు చేసి స్థానిక ప్రజలం దరికీ పంపిణీ చేసి హిందూకులబంధువులకు ఉగాది శుభాకాంక్షలు చెప్పారు. ఈ కార్యక్ర మంలో బీజేపీ మౌలాలి డివిజన్ అధ్యక్షుడు శివగౌడ్ , సీనియర్ నేత జై శ్రీరాం కిరణ్, బీఆర్ఎస్ సీనియర్ నేతలు వంశీ ముదిరాజ్, ఇబ్రహీం, ఏర్పుల మధన్ మూర్తి, జైరామ్ తదితరులు పాల్గొని ఉగాది పండుగ ప్రత్యేకతను వివరించారు



ఉగాది పర్వదినం సందర్భంగా అమెరికా కాలిఫోర్నియా లోని సిలి కాన్ ఆంధ్ర – ఉగాద వేడుకలలో గరికిపాటి వెంకటప్రభాకర్ స్వరరాగావధానం కార్యక్రమం సుమారు రెండు గంటలపాటు అద్భుతంగా జరిగింది. ఈ సందర్భంగా ఆహుతులైన 500 మంది పైన ప్రేక్షకులు అవధాని గరికిపాటి వెంకట ప్రభాకర్ చేసిన స్వర రాగావధానం విని వులకించిపోయారు. ఈ స్వర రాగావధానంలో పృాఎచ్ఛకుల వివిధ అంశాల ప్రశ్నలకు అలవోకగా గానం చేస్తూ అవధాని గరికిపాటి వెంకట ప్రభాకర్ వినిపిస్తుంటే ప్రేక్షకులు అనేకసార్లు హర్షధ్వానాలతో ప్రభాకర్ ను ప్రశంసించారు. ఈ సందర్భంగా జరిగిన సభా కార్యక్రమంలో సిలికానాంధ్ర వ్యవస్థాపక అధ్యక్షుడు కూచిభోట్ల ఆనంద్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం స్వర రాగావధానంకే నికే తలమాన కమైనదని అవధాని గరికిపాటి వెంకట ప్రభాకర్ ను ప్రశంసించారు. సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ అవధాని గరికిపాటి వెంకట ప్రభాకర్ ను, స్వర రాగావధానంలో పాల్గొన్న పృాఎచ్ఛకులను సంస్థ తరవున ఘనంగా సత్కరించారు. శాంతి కూచిభొట్ల అవధానకార్యక్రమానికి సంధానకర్తగా ఉండి కార్యక్రమం మరింతరక్తి కట్టించారు.

# పీఎన్ఆర్ గ్రూప్ ఆధ్వర్యంలో...సేమియా, పాలప్యాకెట్లు పంపిణీ



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: రంజాన్ పర్వదినం పురస్కరించుకుని సోమవారం మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఆదేశాలు మేరకు మల్కాజి గిరి సర్కిల్ వినాయక్ నగర్ డివిజన్ కు చెందిన కాంగ్రెస్ సీనియర్ నేత పిట్టల నాగ రాజు తన పీఎన్ఆర్ గ్రూప్ సభ్యులతో కలిసి సాయిబాబానగర్ లో 350 మంది నిరుపేద ముస్లిం కుటుంబాలకు సేమియా ప్యా కెట్స్, పాలప్యాకెట్స్ తో పాటుగా వివిధ రకాల డ్రై ఫ్రూప్ట్స్ పంపిణి చేసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పిట్టల నాగరాజు మాట్లాడుతూ..నిరుపేద ముస్లింలు కూడా ఆనందంగా, ఘనంగా రంజాన్ పండుగ జరుపుకోవానే ఉద్దేశ్యంతో తన వంతు ఈ చిన్ని సహాయం అందచేసిన ట్లు ఆయన చెప్పారు. పేదల మోములో సంతోషం చూడాలని లక్ష్యంతో రంజాన్ రోజు ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించానని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరూ పేద కుటుం బాలకు తమ వంతూ సహాయం అందచేస్తే ఎంతో పుణ్యం లభిస్తుందన్నారు. పవిత్ర రంజాన్ మాసం అంతా ముస్లింలు కఠోర ఉపవాస ధీక్షలు చేసి, అల్లా సేవలో గడుపు తుంటారని, రంజాన్ పెద్ద పండుగ కావడంతో ఈ సమయంలో వారికి ఖర్చులు కూడా ఎక్కువగా ఉంటాయన్నారు. ఈ సమయం లో పేదలకు చేయూతనివ్వాలనే మంచి ఆలోచనతో మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత రావు, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ తమకు సూచించడంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నాగరాజు తెలి పారు. ఈ కార్యక్రమంలో పీఎన్ఆర్ గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.

## పవిత్ర ఆరాధనలకు, క్రమశిక్షణకు, దాతృత్వానికి ప్రతీక రంజాన్ డా. సత్యం శ్రీరంగం

కూకట్‌పల్లి, మేజర్‌న్యూస్ : మనిషిలోని ద్వేష భావాన్ని, ఆధర్మాన్ని రూపు మాపే గొప్ప పండుగ రంజాన్ టిపిసిసి అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని మూసాపేట లోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చున్ను పాషా, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి. సలీం, అల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు మొయినుద్దీన్ నివాసంలో వారి కుటుంబ సభ్యులతో కలిసి రంజాన్ వేడుకల్లో పాల్గొన్నారు. అదేవిధంగా ముస్లిం సోదర సొదరీమణులకు రంజాన్ పండుగ మీ కుటుంబాల్లో ఆనందం, శాంతి, ఆయురారోగ్యాలు నిండాలని కోరుకుంటు స్వీట్లు తినిపించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ పవిత్రమైన రంజాన్ మాసంలో నెలరోజుల పాటు కఠిన ఉపవాస దీక్షలు ఆచరించి, ఈ రోజు పండుగజరుపుకుంటున్న ముస్లింలందరికి టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ముస్లిం కుటుంబానికి ఆనందం, ఐశ్వర్యాలను అల్లా ప్రసాదించాలని కోరుకున్నట్టు తెలిపారు. ముస్లింలు బంధుమిత్రులతో కలిసి సంతోషంగా ఈద్ ఉల్ ఫితర్ వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్రంలో ఎక్కువగా మత సామరస్యం వెల్లువిరుస్తు ఉంటాయాన్ని, తెలంగాణ రాష్ట్ర మైనారిటీ సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృాఎత్వంలో అన్ని



కులాలకు మతాలకి న్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షులు కృాఎష్ణ రాజ్ పుత్, ఏఎం సి వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్, డైరెక్టర్ జమీర్ సహాబ్, నరసింహ యాదవ్, సుంకన్న, కలికోట బాలరాజ్, కలికోట మహేష్, శ్రీకాంత్ ముదిరాజ్, శేఖర్ గజానంద్, అంజి రెడ్డి, మస్తాన్ రెడ్డి, నజీర్, కొమ్ము బాబు, శ్రీధర్, శేషగిరి, కళ్యాణ్, పవన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మైనారిటీ సోదరులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మత సమరస్యానికి ప్రతీకలు, హిందూ, ముస్లీమ్ పండుగలు మత పెద్దలు, దస్తగిరి



హైదరాబాద్/ మేజర్ న్యూస్: మత సామ్య రస్యానికి ప్రతీకలు ముస్లీమ్, తెలుగు పండుగలని, పెద్దలు దస్తగిరి గుర్తు చేశారు. సోమవారం రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని నల్లకుంట డివిజన్, రత్న నగర్ లో ఎస్ కే జానీ ఆధ్వర్యంలో ఘనంగా రంజాన్ వేడుకలు నిర్వహించుకున్నారు. మత పెద్దలు దస్తగిరి, యాకుబ్ పాషా, గఫూర్, మన్సూర్, హుస్సేన్, రఫిక్ ప్రార్థనలో మాట్లాడుతూ, హిందూ ముస్లిం లు వేరు కాదని, వారు ఒక్కటే అని, విశ్వాసాలు వేరయనా, మనం ఈ దేశ పౌరులమని వారు గుర్తు చేశారు. ఆసాంగి కశక్తుల మాయలో ప్రజలు పడొద్దని హితవు పలికారు. ఈ సందర్భంగా పేదలకు, పిల్లలకు ఆహారాన్ని అందించారు. కార్యక్రమంలొ బీసీ నాయకులు, సీనియర్ పాత్రికేయులు దూసరి వెంకటేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## అంజనీకుమారికి ఉగాది పురస్కారం



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : డి.భారతి మణి ఫౌండేషన్,ఆనందలహరి కల్చరల్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. సమాజసేవకురాలు అంజనీ కుమారి ఉగాది పురస్కారం అందుకున్నారు. సాంస్కృతిక సంప్రదాయాలకు నెలవు మన భారత్ అని ఈ సందర్భంగా అంజనీకుమారి పేర్కొన్నారు.కుటుంబం పటిష్టతకు పండుగలు దోహదపడ్తాయని అంజనీకుమారి పేర్కొన్నారు.వ్యవస్థాపక ఛైర్‌పర్సన్ ఆనందలక్ష్మి, వ్యవస్థాపకులు హేమ ఆంజనేయలు, ఆర్గనైజర్స్ దేవేంద్రగౌడ్‌కు ఈ సందర్భంగా ఆమె కృతజ్ఞతలు, అభినందనలు తెలిపారు.గాయనీ గాయకులకు, కళకారులకు లైఫ్‌లైన్‌గా సంస్థ వేదికనివ్వడం అభినందనీయమన్నారు.పరమేశ్వరి, వంశీరావురాజు,మీనాగౌపి,విజయకువూర్(విజయచిత్ర ),శ్రీనివాసరావు అతితులుగా పాల్గొన్నారు. నాగమణి, స్వీటీ, రాణి,రవికిషోర్, రాజు,శిల్పవెంకటేశ్,సూర్య-గాయనీ గాయకులు ఏఏఏ-వేదికపై ఆలపించిన పాటలు అలరించాయి.

## ప్రజలంతా సోదరభావంతో పండుగ నిర్వహించుకోవాలి

### జిల్లా గణేష్ నేత



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ప్రజలంతా సోదరభావంతో పండుగను నిర్వహించుకోవాలని ఆల్విన్ కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జిల్లా గణేష్ నేత కోరారు. రంజాన్ పండుగ పురస్కరించుకొని ఎల్లమ్మబండ ఈద్గాలో మైనారిటీ మతపెద్దలతో ఫాటు యువకులను వారి ఇంటివద్ద జిల్లా గణేష్ నేత కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## స్వర్గ్ వాటికలో ఎస్వీ ధార్మిక ఆరోగ్య కేంద్రం ప్రారంభం



హైదరాబాద్, మార్చి 30, 2025: సికింద్రాబాద్లోని స్వర్గ్ వాటికలో ఎస్వీ ధార్మిక ఆరోగ్య కేంద్రం, రూఫ్టాప్ సోలార్ ప్లాంట్లు, గో క్యాస్ట్ తయారీ కేంద్రం ఈ రోజు ప్రారంభమయ్యాయి. పద్మశ్రీ జితేందర్ సింగ్ షంటి ఆరోగ్య కేంద్రాన్ని, ఎమ్మెల్యే ఎన్ శ్రీ గణేష్ సోలార్ ప్లాంట్లను, సీఈవో మధుకర్ నాయక్ గో క్యాస్ట్ కేంద్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షుడు సురేందర్ పాల్ సింగ్ మాట్లాడుతూ, పర్యావరణ హిత దహన విధానాలు, సౌర విద్యుత్ ఉత్పత్తి, తక్కువ ధరల్లో వైద్య సేవలతో ప్రజలకు మేలు చేస్తామన్నారు. ఆరోగ్య కేంద్రం దయాగ్నోస్టిక్, డెంటల్, ఫిజియోథెరపీ సేవలను 30 శాతం తక్కువ ధరలకు అందిస్తుందని తెలిపారు. గో క్యాస్ట్ వినియోగంతో కలప వాడకం తగ్గించి, వృా ఎక్ష సంపదను కాపాడుతామన్నారు. రెండు ఏసీ హియర్స్ వ్యాన్లు, బాడీ ఫ్రీజర్ బాక్సులు కూడా అందుబాటులోకి తెచ్చినట్లు చెప్పారు

## అసద్ సాబ్ "ఈద్ ముబారక్"

### ఎంపీ అసదుద్దీన్‌కు శుభాకాంక్షలు తెలిపిన నవీన్ యాదవ్



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: 'రంజాన్' పండుగ సందర్భంగా ఎంఐఎం అధినేత, ఎంపీ అసదుద్దీన్ ఓవైసీకి జూబ్లీహిల్స్ నియోజకవర్గ కంటెస ్టడ్ ఎమ్మెల్యే వి.నవీన్ యాదవ్, ప్రముఖ సంఘ సేవకులు వి.చిన్న శ్రీశైలం యాదవ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు వారు సోమవారం ఎంపీ అసదుద్దీన్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ఈద్ ముబారక్ తెలిపారు.

## ఆదిత్య మెహతా ఫౌండేషన్ అథ్లెట్ల చారిత్రాత్మక విజయం



బంజారాహిల్స్,మేజర్‌న్యూస్: మొదటి నేషనల్ పారా రోడ్ సైక్లింగ్ ఛాంపియన్షిప్ 2025లో ఆదిత్య మెహతా ఫౌండేషన్ (ఏఎంఎఫ్) అథ్లెట్లు 25 పతకాలు సాధించి చరిత్ర సృాఎష్టించారు. హైదరాబాద్ మేడ్చల్ ఔటర్ రింగ్ రోడ్డులో జరిగిన ఈ ఈవెంట్లో 25 రాష్ట్రాల నుంచి 90 మంది పారా సైక్లిస్టులు పాల్గొన్నారు. ఆదిత్య మెహతా మార్గదర్శకత్వంలో శిక్షణ పొందిన జేఎన్వీ రంగారెడ్డి పాఠశాల విద్యార్థులు 16 పతకాలు గెలుచుకున్నారు. ఈ విజయం పారా క్రీడల్లో కొత్త ప్రమాణాలు నెలకొల్పిందని, భవిష్యత్తులో ఆసియన్ పారా గేమ్స్, కామన్వెల్త్ గేమ్స్, పారాలింపిక్స్లో భారత్‌కు ప్రాతినిధ్యం వహించే లక్ష్యంతో ముందుకు సాగుతామని ఆదిత్య మెహతా తెలిపారు.

# స్పటిక లింగానికి పూజలు



యాదగిరి కొండ, మేజర్ న్యూస్ : యాదగిరిగుట్ట పుణ్య క్షేత్రంలో సోమవారం వేకువ జామున సుప్రభాతంతో మొద లై నిత్యారాధనలతో పాటు ప్రత్యేక అర్చనలు చేపట్టారు. ఆర్జిత సేవ రాత్రి ప్రతిష్ట మూర్తులకు ఆరాధన సహస్ర నామార్చన నిర్వహించారు. అనుబంధంగా కొనసాగు తున్న మందిరంలో రామలిం గేశ్వరుని కొలుస్తూ అభిషేకం అర్చనలు, రుద్రహోమం నిర్వహించారు. పాతగుట్ట ఆలయంలో లక్ష్మీ నరసింహ స్వామిని ఆరాధిస్తూ నిత్య ఆరాధనతో పాటు కళ్యాణో త్సవ పర్వాలు నిర్వహించారు. రాత్రి ఏడు గంటల 30 నిమిషాలకు అర్చన రాత్రి ఎనిమిది గంటల పదిహేను నిమిషాలకు దర్శనాలు ప్రారంభం 9 గంటలకు ఆగింపు అనగా నివేదన తదుపరి ద్వారబంధన.

# యాదాద్రిలో భక్తజన సందోహం



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : పంచనారసింహులు కొలువై ఉన్న యాదాద్రి పుణ్యక్షేత్రంలో భక్తజనుల ఆరాధనలు శాస్త్రోక్తంగా కొనసాగాయి. సోమవారం రంజాన్ పండుగ సెలవురోజు కావడంతోయాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో పెరిగిన భక్తుల రద్దీ పెరిగింది. ఉదయం నుంచే తమ కుటుంబ సభ్యులతో క్యూలైన్ల లో బారులు తీరిన భక్తులు. భక్తుల రద్దీ అధికంగా ఉండడంతో ఆలయ మాడవీధులు,కళ్యాణకట్ట, పుష్కరిణి, వ్రత మండపం, వాహనాల పార్కింగ్, ఘాట్ రోడ్డు పరిసరాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. ధర్మ దర్శనం. 2గంటల సమయం, ప్రత్యేక ప్రవేశ దర్శనం, గంట సమయం పడుతోంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు క్షేత్రాన్ని సందర్శించి హరి, హరులను దర్శించుకున్నారు. భక్తులు తమ కుటుంబీకులతో కొండ కింద లక్ష్మీ పుష్కరిణిలో పుణ్యస్నానాలు ఆచరించి, సంకల్పం చేపట్టారు. పలువురు తలనీలాలు సమర్పించారు. శ్రీసత్యనారాయణస్వామి వ్రతాలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.

# గ్రూప్-1 సాధించిన ధరవత్ సభిత

## జిల్లా అధ్యక్షులు భూక్య సంతోష్ నాయక్



భువనగిరి, మేజర్‌న్యూస్ : లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు భూక్య సం తోష్‌నాయక్ మాట్లాడుతూ యాదాద్రి భువన గిరి జిల్లా తుర్కపల్లి మండలంలోని రామోజీనాయక్ తండకు చెందిన టీచర్ రమేష్ నాయక్ 2వ కోడలు, ధరావత్ సబితకు గ్రూప్-1లో 303 ర్యాంకు సాధించడం జరిగింది, చక్రిపురం మధుర నగర్‌కు చెందిన హరినాయక్, శాంతాల మూడో కూతురు ధరావత్ సబిత తన పిల్లలకు ఉజ్వల భవిష్యత్తు కోసం చదువునే ఒక ఆయుధంగా ఇచ్చి నటువంటి తల్లిదండ్రులకు, సహకరించిన అత్తమామలకు కృతజ్ఞతలు తెలియజేశారు. పేదరికంలో పుట్టిన సబిత ఇంత విజయం సాధించడానికి గల కారణం, పట్టుదల, కృషి ఒక ఉన్నత లక్ష్యాన్ని పెట్టుకున్నది కాబట్టి, ఈ స్థాయిలో ర్యాంకు సాధించడం జరిగింది. సమాజంలోని ఆడబిడ్డలు సబితను ఆదర్శంగా తీసుకొని ప్రతి తండాలో, ప్రతి గ్రామాల్లో ఒక ఐఏఎస్, ఐపిఎస్ విజయాలు సాధించాలని తెలియజేశారు, దానికి సవిదని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. చదువుకునే బలమైన కోరిక ఉంటే పేదరికం అడ్డురాదు, పేదోడి తాల రాత మార్చేది కేవలం విద్య ఒక్కటే, విద్య ఒకటే నిన్ను సమాజంలో గౌరవం ఇస్తుంది. అత్యున్నత స్థానాన్ని చేర్చుతుంది అని కొనియాడారు.

# శ్రీ ఢిల్లీ వాలా స్వీట్ షాప్ ప్రారంభోత్సవం

## - ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



భువనగిరి, మేజర్‌న్యూస్ : భువనగిరి పట్టణంలోని స్థానిక వినయక చౌరస్తా వద్ద శ్రీ ఢిల్లీ స్వీట్ షాప్‌ను భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు యువత వ్యాపార రంగంలో ముందుకు రావిలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలొ గ్రంధాలయం చైర్మన్ అవైస్ చిస్తీ, తాంగ్గెళ్ల పల్లి రవి కుమార్, రామ్ నివాస్. నేమి చాంద్, బాబు లాల్ ధర్మ రామ్. దశ్ రాజ్, గోవింద్ ఓం ప్రకాష్. సుభాష్. లీలా రామ్. చేతన్. భారత్ పటేల్. విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## బజరంగ్దళ్ ఆధ్వర్యంలో

# వీర హనుమాన్ విజయ యాత్ర శోభాయాత్ర పోస్టర్ ఆవిష్కరణ



భువనగిరి, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలో విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ యాదాద్రి భువనగిరి జిల్లా ఆధ్వర్యంలో ఏప్రిల్ 12 శనివారం తేదీన భువనగిరి పట్టణంలో జరగబోయే వీర హనుమాన్ విజయ యాత్ర శోభాయాత్ర విజయవంతం చేయడం కోసం భువనగిరి పట్టణం బ్రాహ్మణవాడలోనీ భవాని రామలింగేశ్వర స్వామి దేవాలయంలో సమావేశం నిర్వహించి వీర హనుమాన్ విజయ యాత్ర శోభయాత్ర పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ తోట భాను ప్రసాద్ మాట్లాడుతూ జరగబోయే ర్యాలీలో యువకులు హిందూ బంధువులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని హిందువులందరూ పరిపూర్ణంగా ఈ శోభాయాత్రలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.. హిందూ పరిషత్ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి సుక్కల శ్రీశైలం యాదవ్ మాట్లాడుతూ గ్రామ గ్రామాన యువత తరలివచ్చి శోభాయాత్రని విజయవంతం చేసి హిందూ సంఘటన శక్తిని ప్రదర్శించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా కోశాధికారి చామ రవీందర్, జిల్లా సామాజిక సమరసత కన్వీనర్ కేమోజు మల్లికార్జునచారి, జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ సాల్వేరు వేణు, విహెచ్పి భువనగిరి పట్టణ అధ్యక్షులు కందికొండ సహదేవ్ సత్సంగ్ ప్రముఖ్ వల్లబోజు సతీష్, జిల్లా బజరంగ్ దళ్ జిల్లా కన్వీనర్ బింగి భరత్ కుమార్, బజరంగ్దళ్ భువనగిరి పట్టణ కన్వీనర్ నమిలె నవీన్ ఆర్ఎస్ఎస్ సుదగాని ఆంజనేయులు, ఎం కె శ్రీధర్, హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు దేవరకొండ నరసింహ చారి భువనగిరి గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు రత్నపురం శ్రీశైలం, బిజెపి భువనగిరి పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం, హిందువాహిని జిల్లా ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ చందు, పట్టణ అధ్యక్షులు రామరాజు ప్రధాన కార్యదర్శి ఉడతల భరత్ విహెచ్పి రామన్నపేట ప్రఖండ అధ్యక్షులు,నోముల శ్రీనివాస్,అధ్యక్షులు కొండూరు శంకర్ బచ్చు రమేష్ పట్టణ సత్సంగ్ ప్రముఖ్ శ్రీనివాస్ చారి,భువనగిరి మండల కార్యదర్శి రెడ్డబోయిన బాలరాజు, బీబీనగర్ మండల అధ్యక్షులు రాజు,బీజేవైఎం పట్టణ అధికార ప్రతినిధి సాయికిరణ్, సాయి కృష్ణ, నాగరాజు, మల్లికార్జున్, రావుల సంతోష్, వాస సాయి చరణ్ విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ హిందువాహిని ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కనుమరుగవుతున్న ఉగాది కోతలు



గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : సోమవారం గుర్రంపోడ్ మండలం పిట్టలగూడెం గ్రామంలో తెలుగు రాష్ట్రాలలో అంతరించిపోతున్న ఉగాది కోతలు పూర్వకాలంలో పల్లెలలో ఉగాది రోజు కొత్త ధాన్యం పండించిన రైతులు వాటిని దంచుకొని వండుకునే క్రమంలో రోళ్లను రోకండ్లను అలంకరించి అట్టిధాన్యాన్ని దంచి వండి దేవునికి నైవేద్యంగా పెట్టిన తర్వాత వారు ఆరగించేవారు. ఆ యొక్క ధాన్యాన్ని దంచే క్రమంలో పాటలు పాడుతూ చాలా ఆనందంగా మహిళలందరూ ఒక దగ్గర గుడి పెద్ద ఉత్సవంగా జరుపుకునేవారు. అదేవిధంగా పిట్టలగూడెం గ్రామంలో ఇలాంటి వాతావరణం కనిపించింది. మహిళలందరూ ఒకచోట కుడి కొత్త ధాన్యాన్ని దంచి పాటలు పాడుతూ సంతోషంగా ఒక ఉత్సవంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మారపాక ఎల్లమ్మ, కొంగలు ఎల్లమ్మ, మారుపాక పద్మ, ఏలియ మ్మ, కలమ్మ, పెరిక యాదమ్మ, పోలే పార్వతమ్మ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# స్నేహితురాలికి ఆర్థిక సహాయం అందజేత



నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని యడవల్లి గ్రామానికి చెందిన వనం కావ్య భర్త ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా తన తోటి మిత్రులు (2018 - 2019 బ్యాచ్) పదవ తరగతి విద్యార్థులు 28 వేల రూపాయలను సోమవారం ఆర్థిక సహాయంగా అందజేశారు.కావ్య అతి చిన్న వయసులో తన భర్తను కోల్పోవడం బాధాకరమని, అన్నారు.ఆర్థిక సహాయం అందజేసిన వారిలో మనీషా, గంగోత్రి, కావ్య, ప్రవీణ్, సందీప్, గణేష్, గోవర్ధన్, గిరి, జగదీష్, పవన్, శివ, సాయి, ఉదయ్ తదితరులు ఉన్నారు.

# ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి



గరిడేపల్లి, మేజర్ న్యూస్ : వేసవి కాలం లో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలి వేంద్రాలు ఏర్పాటు చేయాలని మాజీ ఎం పిపి పెండెం సుజాత శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని కీతవారిగూడెం గ్రామంలో చనగాని వెంకట నరసయ్య జ్ఞాపకార్థం విఎన్ఆర్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని హుజూర్‌నగర్ మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్‌తో కలసి ఆయన ప్రారంభించి మాట్లాడారు. ట్రస్ట్ ద్వారా పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించి సమజా సేవయే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు.కార్యక్రమంలో ట్రస్ట చైర్మన్ చవగాని పురుషోత్తం, చింతకాయల సైదులు, మండవ నాగేశ్వర రావు, వేణు, గుండు రమణ పాల్గొన్నారు.